


# సినిమా-బజార్

www.cinemaabazar.com

Telugu Cinema Daily e Paper




ఎడిటర్: చిక్కవరపు రాంబాబు Cell: 8019014080 rambabumediahouse@gmail.com సోమవారం 04- మార్చి- 2024







POSTER DESIGNINGS
POSTERS PRINTING
PHOTO CARDS PRINTING
HOARDING (AP)
BUS ADDS
BUS SHELTERS
AUTO ADS
THEATER STANDEE
LOLLI POPS
FLEX PRINTING
METRO PILLER PUBLICITY
BIG SCREENS
DIGITAL PROMOTION
PRINT MEDIA PROMOTION
MOVIE ( PRO )
FILM DISTRIBUTION
OTT & ATT BUSINESS
OVERSEAS BUSINESS
OTHER LANGUAGE BUSINESS
TELUGU TO HINDI, TAMIL, KANNADA, MALAYALAM

RAMBABU MEDIA HOUSE
Complete Cinema Package
WITH BEST PRICE



rambabumediahouse@gmail.com
Ph: 8019014080
Office: # 8-3-1113/2B,Kesavanagar, Srinagar Colony, Hyderabad -73
DIGITAL SCREENING ASSISTANCE
SANDHYA MOTION PICTURES
URVASI

CG - VFX
MOTION TEASER
DI - COLOUR GREDING
MATT PAINTINGS
2D - 3D WORKS
WIRE REMOVAL
GREEN MATT STUDIO
EDITING
LYRICAL SONGS
SHORT FILMS
PHOTO SHOOT
TRAILERS
TITLES & BANNER
ANIMATION
DUBBING
TELUGU, TAMIL, HAINDI, MALAYALAM, KANNADA
SOUND EFFECTS
5.1 MIXING
BACKGROUND MUSIC
SONGS
MOVIE SUBTITLES
TELUGU, HINDI, TAMIL, KANNADA, MALAYALAM

www.cinemaabazar.com
సినిమా-బజార్
Telugu Cinema Daily e Paper
సేవా భారత్ | seva bharat
ఎడిటర్: చిక్కవరపు రాంబాబు | Cell: 8019014080 | rambabumediahouse@gmail.com | సోమవారం 04- మార్చి- 2024

# ఘనంగా చైతన్య రావ్ "షరతులు వర్తిస్తాయి" సినిమా ట్రైలర్ రిలీజ్ కార్యక్రమం



చైతన్యరావు, భూమిశెట్టి జంటగా రూపొందిన చిత్రం 'షరతులు వర్తిస్తాయి'. కుమారస్వామి(అక్షర) దర్శకుడు. నాగార్జున సామల, శ్రీష్‌కుమార్ గుండా, డాక్టర్ కృష్ణకాంత్ చిత్తజల్లు నిర్మాతలు. ఈ నెల 15న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఆదివారం ఈ చిత్రం ట్రైలర్‌ని మేకర్స్ విడుదల చేశారు. నిర్మాతలుగా పరిశ్రమలో ఎక్కువకాలం కొనసాగాలనేది మా ఆకాంక్ష. అందుకు తొలి అడుగే ఈ సినిమా. ఏషియన్, సురేశ్ ప్రొడక్షన్స్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలు మా సినిమాను థియేటర్లలో విడుదల చేస్తున్నాయి. అందరికీ నచ్చే సినిమా అవుతుందని నమ్మకంతో ఉన్నాం' అని నిర్మాతలు అన్నారు. చక్కటి కథతో పాటు కమర్షియల్ ఎలిమెంట్స్ కూడా ఈ సినిమాలో ఉంటాయని, కుటుంబసమేతంగా చూడాల్సిన సినిమా ఇదని, అవకాశం ఇచ్చిన నిర్మాతలకు, అండగా నిలిచిన మామిడి హరికృష్ణకి కృతజ్ఞతలని దర్శకుడు చెప్పారు. ఇంకా చైతన్య రావు, భూమి శెట్టి, నటుడు సంతోష్ యాదవ్ కూడా మాట్లాడారు.

# 'వొకేషనల్ ఎక్సెలెన్సు అవార్డు' అందుకున్న సహజ నటి జయ సుధ, తది తరులు

రోటరీ క్లబ్ అఫ్ హైదరాబాద్ ఈస్ట్ వారు సినిమా, సంగీతం, వైద్య విభాగం చెందిన ప్రతిష్టాత్మక 'వొకేషనల్ ఎక్సెలెన్సు అవార్డు' (వృత్తిపరమైన సమర్థత పురస్కారం) కార్యక్రమం హైదరాబాద్ ఫిల్మ్ నగర్ లో మార్చ్ 2న సాయంత్రం వైభవంగా జరిగింది. సినిమా రంగం నుండి సహజ నటి శ్రీమతి జయ సుధ, నటుడు శ్రీ కాదంబరి కిరణ్ కుమార్ లకు, సంగీతం నుండి ప్రఖ్యాత ఈల పాట గాయకుడు ఎం వి రమణా రెడ్డి కి, శ్రీమతి డా. సాయి పద్మ (బయో కెమిస్ట్రీ) లకు ఐ ఏ ఎస్ అధికారి, తెలంగాణ రాష్ట్ర ఎజికెషన్ ప్రిన్సపల్ సెక్రటరీ శ్రీ బి వెంకటేశం ముఖ్య అతిధి గా అయన చేతుల మీదుగా ఈ అవార్డు లను అందచేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఈస్ట్ కు చెందిన అధ్యక్షులు శ్రీ సుదేష్ రెడ్డి, వొకేషనల్ సర్వీస్ డైరెక్టర్ శ్రీ సి వి సుబ్బా రావు, కార్యదర్శి శ్రీ టి ఎం ఎన్ చౌదరి, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.సహజ



నటి జయ సుధ మాట్లాడుతూ " రోటరీ క్లబ్ చేసే సేవా కార్యక్రమాలు నా చిన్నతనం నుండి చూస్తున్నాను. పాఠశాలలు, వైద్య శాలలు, పేదలకు సహాయం వంటివి ఎన్నో వున్నాయి. నంది అవార్డ్, ఫిల్మ్ ఫేర్ అవార్డ్, జాతీయ అవార్డులకు ఎంత ప్రాధాన్యత ఉందో? రోటరీ క్లబ్ వారి అవార్డుకు కూడా అంతే ప్రత్యేకత వుంది. నా కెరీర్ బిగినింగ్ లో రోటరీ క్లబ్ అవార్డు కోసం ఎదురు చేసేదాన్ని, అలాంటిది ఈ రోజు నేను ఎక్సలెన్సు అవార్డు అందుకోవడం ఆనందంగా వుంది. రోటరీ క్లబ్ సభ్యులు సుదేష్ రెడ్డి, సి వి సుబ్బా రావు, టి ఎం ఎన్ చౌదరి గార్లకు నా ధన్యవాదాలు." అన్నారు.

# స్వాతంత్ర్యపోరాటం నాటి ప్రేమకథ



కంచర్ల ఉపేంద్ర, అపర్ణాదేవి జంటగా రూపొందిస్తున్న చిత్రం '1920 భీమునిపట్నం'. నరసింహ నంది దర్శకుడు. కంచర్ల అచ్యుతరావు నిర్మాత. ఈ చిత్రం షూటింగ్ ప్రారంభోత్సవం హైదరాబాద్‌లో జరిగింది. బ్రిటీష్ ప్రభుత్వ పోలీస్ అధికారి పాత్రలో కంచర్ల ఉపేంద్ర నటిస్తుండగా, స్వాతంత్ర్య సమరయోధుని కుమార్తెగా హీరోయిన్ అపర్ణాదేవి కనిపించనుంది. వీరిద్దరిపై తీసిన ముహూర్తపు సన్నివేశానికి నిర్మాత కంచర్ల అచ్యుతరావు క్లాప్ ఇచ్చారు. 'ఇది సీతారాం, సుజాత అనే ఓ జంట ప్రేమకథ.1920నేపథ్యం కావడంతో ఆ రోజుల్ని గుర్తుచేసే సంగీతం ఉండాలనే ఉద్దేశంతో ఇళయ రాజాగారిని కలిశాం. ఆయన కథ విని, 'సినిమా చేస్తున్నాం' అన్నారు. సింగిల్ షెడ్యూల్‌లో సినిమాను పూర్తి చేస్తాం.' అని నిర్మాత తెలిపారు. స్వాతంత్ర్య పోరాట నేపథ్యంలో చక్కటి భావోద్వేగాల మధ్య నడిచే కథ ఇదని, నిజజీవితంలో జరిగిన కొన్ని సంఘటనలను ప్రేరణగా తీసుకొని ఈ కథ తయారు చేశానని దర్శకుడు పేర్కొన్నారు. తెలుగు సినిమా స్థాయిని పెంచే సినిమా ఇదని హీరో కంచర్ల ఉపేంద్ర అన్నారు.








# సినిమా-బజార్

www.cinemaabazar.com

Telugu Cinema Daily e Paper



ఎడిటర్: చిక్కవరపు రాంబాబు | Cell: 8019014080 | rambabumediahouse@gmail.com | సోమవారం 04- మార్చి- 2024

